కలెక్టరేట్‌లో ఏదీ ఫైర్ సేఫ్టీ?

మొదటి అంతస్తులో రీఫిల్ గడువు అయిపోయిన ఎక్టింగీషర్

మరో వైపు అసలు రీఫిల్ గడువు కనిపించకుండా పోయిన ఎక్టింగీషర్

అసలు రీఫిల్ గడువు తేదీయే లేకుండా ఉన్న ఎక్టింగీషర్

పెద్దపల్లి, జనవరి 20 (నమస్తే తెలంగాణ): అధికారుల నిర్లక్ష్యం మూలంగా పెద్దపల్లి కలెక్టరేట్‌కు ఫైర్ సేఫ్టీ కరువైంది. సుమారు 45 ప్రభుత్వ కార్యాలయాలున్న ఈ భవనాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించగా, 2022 ఆగస్టు 29న ప్రారంభమైంది. కాగా, ఆ సమయంలో 10 ఫైర్ ఎక్టింగీషర్‌ల ఏర్పాటు చేయగా, వాటి గడువు 2023 ఆగస్టు 25నతో ముగిసింది. ఆ తర్వాత కొన్ని రోజులకే ఎన్నికలు జరుగడంతో అధికారులు ఆ పనుల్లో మునిగిపోయారు. అయితే, కాంగ్రెస్ సర్కారు వచ్చి ఏడాది గడుస్తున్నా వాటిని పట్టించుకునేవారు కరువయ్యారు. ఈ ఎక్టింగీషర్‌లను ఏడాదికోసారి రీఫిల్ చేయాల్సి ఉండగా, అధికారులు పట్టించుకోకపోవడంతో అవి అలాగే మూలుగుతున్నాయి. ఒకవేళ ఏదైనా ఫైర్ జరిగితే పరిస్థితి ఏంటనే చర్చ జరుగుతున్నది. ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించే అధికారులు ఉండే భవనంలో ఇంత నిర్లక్ష్యమేంటని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎక్టింగీషర్‌లను రీఫిల్ చేయించాలని ఉద్యోగులు, ప్రజలు కోరుతున్నారు.

ఏటీసీ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

పెద్దపల్లి కమాన్ : నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి కమాన్, జనవరి 20 : అధునాతన సాంకేతిక కేంద్రం (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో చేపట్టిన ఏటీసీ భవన నిర్మాణాన్ని కలెక్టర్ సోమవారం పరిశీలించారు. భవన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా ఆరు కొత్త కోర్సులను ప్రారంభించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులున్నారు.

దళారులను ఆశ్రయించవద్దు..

పెద్దపల్లి, జనవరి 20: సదరం సర్టిఫికెట్ కోసం దళారులను ఆశ్రయించవద్దని కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం క్యాంపు నిర్వహించిన రెండు రోజుల తర్వాత డీఆర్డీఏ కార్యాలయంలో సరిఫికెట్ తీసుకోవాలని సూచించారు. స్లాట్ బుక్‌ంగ్ కోసం మీ సేవా సెంటర్ నిర్వాహకులకు కేవలం రూ. 35 మాత్రమే చెల్లించాలని పేర్కొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

పెద్దపల్లి రూరల్, జనవరి 20: ఇటీవల తుక్కుగూడలో ప్రభుత్వ పాఠశాల హెచ్ ఎంపై జరిగిన దాడిని ఖండిస్తూ మూలసాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపారు. హెచ్ఎంపై దాడి చేసిన దుండగులపై కేసు నమోదు శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ హెచ్ ఎం అబ్దుల్ హై జావిద్, దబ్బెట రాములు, బైరి రమణయ్య, అంకతి సంజీవ్, లోకిని సదానందం, మానుపాటి రాజయ్య, కూకట్ల తిరుపతి, బాదం జ్యోతి పాల్గొన్నారు.

కమాన్ పూర్, జనవరి 20: పీఆర్టీయూ టీఎస్ కమాన్‌పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో విజయకుమార్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గసిగంటి రమేశ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మేరుగు రాజమౌళి, రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మారం,జనవరి20: తుక్కుగూడలో హెచ్ఎంపై దాడిని ఖండిస్తూ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. దుండగులపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

దాడి హేయమైన చర్య

ముత్తారం, జనవరి 20: తుక్కుగూడ హెచ్ఎంపై దాడి హేయమైన చర్య అని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దాడిని ఖండిస్తూ పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓదెల, జనవరి 20: తుక్కుగూడలో హెచ్ఎపై దాడి చేసిన దుండగులను శిక్షించాలంటూ కనగర్తి హైస్కూల్‌లో ఉపాధ్యాయులు సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఉపాధ్యాయులు విష్ణు, రాంచందర్, రజాక్‌మియా, రజిత, మొండయ్య, వెంకటరమణ, వెంకటస్వామి, రాజపాపయ్య పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీపీ శ్రీనివాస్

క్రీడా పోటీలు ప్రారంభం

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 20: గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూస్టేడియంలో కాళేశ్వరం జోన్ పరిధి పోలీసులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా సోమవారం చెపట్టిన లాంగ్ టెన్నిస్ పోటీలను రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటమిలు ముఖ్యం కాదని, క్రీడల్లో ప్రతిభ ముఖ్యమన్నారు. క్రీడల ద్వారా శరీరక ధారుడ్యం పెరుగడంతో పాటు పని ఒత్తిడిలను అధిగమించి ఆరోగ్యం ఉంటారన్నారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్‌రావు, ఆర్ ఐలు దామోదర్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, లాంగ్ టెన్నిస్ క్రీడా పోలీసులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు

పెద్దపల్లి, జనవరి20: జిల్లాలో గణతంత్ర వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. గణతంత్ర వేడుకల నిర్వహణపై కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమావేశమై మాట్లాడారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. జనవరి 26 నుంచి ప్రభుత్వం అమలు చేసే నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీకి వేదిక వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో పెద్దపల్లి ఏసీపీ జీ కృష్ణ, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలపై సమీక్ష

గోదావరిఖని, జనవరి 20: ఈ నెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ-1 ఆధ్వర్యంలో చేపట్టనున్న వేడుకలపై సింగరేణి ఆర్జీ-1 ఏరియా డీజీఎం పర్సనల్ డీ కిరణ్‌బాబు జీఎం కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేడుకల నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఇక్కడ ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, ఎన్విరాన్‌మెంట్ డీజీఎం ఆంజనేయప్రసాద్, డీజీఎంఫైనాన్స్ ధనలక్ష్మీ భాయి, ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, ఏరియా దవాఖాన ఏసీఎం కిరణ్ రాజ్‌కుమార్, అధికారులు రమేశ్, జితేందర్‌సింగ్, వరప్రసాద్, శ్రావణ్‌కుమార్, వీరారెడ్డి ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మంథని/మంథని రూరల్, జనవరి20: పట్టణంలోని పవర్ హౌస్ కాలనీలో చింతపనట్ల బుచ్చయ్య, ప్రముఖ వ్యాపారి వీఎల్ సేట్ అల్లుడు సందీప్ కుమార్, కన్నాలలో బెల్లంకొండ కాంతమ్మ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బత్తుల శంకర్, అడిచర్ల కనుకయ్య, కొల్లూరి మణికంఠలు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని కూడా పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, కార్యకర్తలు ఉన్నారు.

నేటి నుంచి సభలు

పెద్దపల్లి, జనవరి20: ఈ నెల 26 నుంచి అమలయ్యే సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు మంగళవారం ఉదయం 1, 7, 13, 19, 25, 31 వార్డుల లో, మధ్యాహ్నం 2, 8, 14, 20, 26, 32 వార్డులలో సభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 1వ వార్డుకు బంధంపల్లి స్వరూప గార్డెన్, 7 వార్డుకు ఆర్‌కే గార్డెన్ కునారం రోడ్, 13 వార్డుకు సీతారమస్వామి గుడి దగ్గర, 19వ వార్డుకు బండారి కుంట అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, 25వ వార్డుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, 31వ వార్డుకు మున్సిపల్ కార్యాలయం, మధ్యాహ్నం 2 నుంచి 2వ వార్డుకు ఆ వార్డు పరిధిలోని పెట్రోల్ పంపు పక్క గల్లీలో, 8వ వార్డుకు శ్రీనివాసం అపార్ట్‌మెంట్ వేముల రమణయ్య పెట్రోల్ పంప్ గల్లీ పక్కన, 14వార్డుకు మజీద్ ముందు, 20వ వార్డుకు ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రగతినగర్, 26వ వార్డుకు డీసెంట్ ఫంక్షన్ హాల్, 32వ వార్డుకు కమ్మరి కొలిమి దగ్గర తిలక్ నగర్‌లో వార్డు సభలు ఉంటాయని వెల్లడించారు.

రామగుండంలో..

కోల్‌సిటీ, జనవరి 20: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మంగళవారం నుంచి నిర్వహించనున్న వార్డు సభల జాబితాను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జే అరుణ శ్రీ సోమవారం ప్రకటించారు. 21న ఉదయం 1వ డివిజన్ జడ్పీహెచ్ఎస్, 6వ డివిజన్ సప్తగిరి కాలనీ వినాయక మండపం, 11వ డివిజన్ ప్రభుత్వ పాఠశాల, 16వ డివిజన్‌లో బస్టాండ్ సెంటర్, 21వ డివిజన్‌లో జడ్పీహెచ్ఎస్, మధ్యాహ్నం 2వ డివిజన్ పీకే రామయ్య కాలనీ సెంటర్, 7వ డివిజన్ గణేశ్ మండపం, 12వ డివిజన్ సరస్వతి సూల్, 17వ డివిజన్ సంతోష్ నగర్ వినాయక మండపం, 22వ డివిజన్ అయోధ్య నగర్ గణేష్ మండపం, 27వ డివిజన్ గాంధీనగర్ ఎల్‌బీ యూత్, 32వ డివిజన్ ఎల్‌బీనగర్ జెండా కూడలి, 37వ డివిజన్ గుడ్ మార్నింగ్ స్కూల్, 42వ డివిజన్ రాజస్థాన్ భవన్, 47వ డివిజన్ గణేష్‌నగర్ బోర్డు వద్ద వార్డు సభలు ఉంటాయని వివరించారు.

మంథనిలో..

మంథని, జనవరి 20: పట్టణంలోని మంగళవారం నుంచి గురువారం వరకు వార్డు సభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశ్ రెడ్డి, కబిషనర్ మనోహర్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు 13వ వార్డుకు సంబంధించి పెంజేరుకట్ట హనుమాన్ దేవాలయంలో, 11, 12వ వార్డులకు సంబంధించిని మధ్యాహ్నం 2 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో సభ ఉంటుందని వివరించారు. అర్హులైన వారు సైతం ఈ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

పెద్దపల్లి మండలంలో..

పెద్దపల్లి రూరల్, జనవరి 20: ప్రభుత్వ పథకాల అమలు కోసం లబ్ధిదారులకు ఎంపికక గ్రామస్థాయిలో ఈ నెల 21 నుంచి 23 వరకు సభలు నిర్వహించనున్నారు. మంగళవారం అప్పన్నపేట, బొంపల్లి, పాలితం, కాసులపల్లి, కొత్తపల్లి, మూలసాల, చీకురాయి, రాంపల్లి, హన్మంతునిపేట, సబ్బితం, అందుగుల పల్లి, 22న బ్రాహ్మణపల్లి, కనగర్తి, గోపయ్యపల్లి, పెద్దకల్వల, పెద్దబొంకూర్, నిమ్మనపల్లి, మారేడుగొండ, గుర్రాంపల్లి, రాఘవాపూర్, దేవునిపల్లి, 23న కాపుల పల్లి, రాగినేడు, కుర్మపల్లి, నిట్టూరు, ముత్తారం, భోజన్నపేట, తుర్కలమద్దికుంట, రంగాపూర్, గౌరెడ్డిపేటలో సభలు ఉంటాయని అధికారులు వివరించారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్, జనవరి 20 : మండలంలో మంగళవారం నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. 21న ఉదయం 8.30 కు సుల్తానాబాద్, కనుకుల, గొల్లపల్లి, కాట్నపల్లి, రేగడిమద్దికుంట, 11.30గంటలకు కందునూరిపల్లి, రామిని పల్లి, నారాయణరావుపల్లి, గట్టెపల్లి, అల్లీపూర్, మధ్యాహ్నం 2.30కు కదంబాపూర్, దుబ్బపల్లి, నీరుకుళ్ల, మియాపూర్‌లో సభలు ఉంటాయని పేర్కొన్నారు. 22న ఉదయం 8.30గంటలకు సుద్దాల, తొగర్రాయి, భూపతిపూర్, చిన్నబొంకూర్, 11.30కు మంచరామి, తొగరిపల్లి, చిన్నకల్వల, మధ్యాహ్నం 2.30కు గర్రెపల్లి, పూసాల, నారాయణపూర్, 23న ఉదయం 8.30గంటలకు బొంతకుంటపల్లి, కందునూరిపల్లి 11.30కు నరసయ్యపల్లి, దేవునిపల్లి, మధ్యాహ్నం 2.30కు సాంబయ్యపల్లిలో సభలు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలోఏఈవో స్వప్న తదితరులు పాల్గొన్నారు.

రామగిరిలో..

రామగిరి జనవరి 20 : మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం నుంచి సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శైలజరాణి తెలిపారు. ఈనెల 21న బుధవారంపేట, రాజాపూర్, పన్నూర్, రత్నాపూర్,సుందిళ్ల 22న ఆదివారంపేట, లద్నాపూర్, పెద్దంపేట, వెంకట్రావుపల్లి, కల్వచర్ల, ముస్త్యాల, 23న బేగంపేట్, నవాబ్ పేట, నాగేపల్లి, లొంక కేసారం, జల్లారం ,చందనాపూర్‌లో సభలు ఉంటాయని తెలిపారు.

అంతర్గాంలో..

అంతర్గాం, జనవరి 20: ఈనెల 21 నుంచి మూడు రోజుల పాటు మండలంలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ తెలిపారు. మండలంలోని 16 పంచాయతీల్లో ఆయా పథకాలనకు దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు అవగాహన

పెద్దపల్లి రూరల్, జనవరి 20: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పెద్దబొంకూర్‌లోని మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ మర్ల అనిల్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ టీ శ్రీనివాస్, ఎస్ఐ జాహెద్ పాషా పాల్గొన్నారు.

పాత పనివేళలు కొనసాగించాలి

గోదావరిఖని, జనవరి 20: ఇటీవల ఎన్టీపీసీలో యాజమాన్యం కార్మికుల పనివేళలను మార్పు చేయాలని కాంట్రాక్టర్లకు జారీ చేసిన నోటీసులను రద్దు చేసి పాత పనివేళలను కొనసాగించాలని టీయూసీఐ తెలంగాణ రాష్ట్ర నాయకులు తోకల రమేశ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగా యాజమాన్యం 12గంటల పనిదినానిన పూనుకుందన్నారు. పనివేళలు పాత పద్ధతిలోని కొనసాగించాలన్నారు. ఇక్కడ టీయూసీ జిల్లా నాయకులు ఆడెపు శంకర్, గూడూరి వైకుంఠం, గొల్లపల్లి చంద్రయ్య, మారుతి రాములు, కల్వల రాయమల్లు, తదితరులు ఉన్నారు.

మొబైల్ ఫుడ్ కోర్టు ప్రారంభం

కోల్‌సిటీ, జనవరి 20: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో స్వశక్తి మహిళలు ఏర్పాటు చేసిన మొబైల్ ఫుడ్ కోర్టుల్లు అదనపు కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ, మేయర్ బింగి అనిల్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. ఇక్కడ కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, శంకర్ నాయక్, పాతిపెల్లి ఎల్లయ్య, ఈఈ రామన్, మెప్మా సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు ఉన్నారు.

గుండెపోటుపై అవగాహన

గోదావరిఖని, జనవరి 20: సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ, ఆర్జీ-1 ఏరియా దవాఖాన అడిషనల్ సీఎంవో డాక్టర్ కిరణ్‌రాజ్ ఆధ్వర్యంలో సోమవారం జీడీకే 2 ఇంక్లైన్‌లో ఉద్యోగులకు గుండెపోటుపై అవగాహన కల్పించారు. ఏరియా మెడికల్ సూపరింటెండెంట్ కే పద్మ గుండెపోటు లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇక్కడ ఎస్ ఎంవో ఎస్‌కే అల్లావుద్దీన్, సెక్షన్ ఇన్‌చార్జి టీ శంకర్, డీ గణేశ్, పిట్ సెక్రటరీ వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

డంప్ యార్డు విరమించుకోవాలి

జ్యోతినగర్, జనవరి 20: రామగుండం నగరపాలక సంస్థ చెత్త డంపింగ్ యార్డ్ కోసం ఎన్టీపీసీ ఏరియా మేడిపల్లి శివారులో ప్రతిపాదించిన స్థలం విరమించుకోవాలని సోమవారం ఆ స్థలంలో 3,5 డివిజన్‌ల కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, పర్యావరణ సామాజిక కార్యకర్త ఉమా మహేశ్వర్ సమీప గ్రామ ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంప్ యార్డు ప్రతిపాదనను విరమించుకోకుంటే ఈ నెల 23న సమీప గ్రామప్రజలతో కలిసి సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంను ముట్టడిస్తామని వారు అధికారులను హెచ్చరించారు.

జూలపల్లి వాలీబాల్ జట్టు ప్రతిభ

జూలపల్లి, జనవరి 20 : జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో జూలపల్లి జట్టు సత్తా చాటింది. ఎన్టీపీసీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 23 జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్ లో జూలపల్లి జట్టు భీమ్లా నాయక్ తండా జట్టును ఓడించి విన్నర్‌గా నిలిచింది. నిర్వాహకులు విజేత జట్టుకు జ్ఞాపికతో పాటు రూ. 7 వేలు నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. కొప్పుల మహేశ్, సీనియర్ క్రీడాకారులు భూసారపు రవీందర్‌గౌడ్, అమరగాని గంగాధర్, అమరగాని వెంకటేశ్, దామెర కమలాకర్ రెడ్డి, కోచ్ గుర్రం సంపత్ అభినందించారు.

ఆర్టిజన్ కార్మికుల సమస్యలు తీర్చాలి

పెద్దపల్లి టౌన్, జనవరి20: రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను తక్షణమే కన్వర్షన్ చేయాలని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని ఎస్ఈ కార్యాలయం సమీపంలో చేపట్టిన రిలే దీక్ష శిబిరాన్ని సోమవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. నాయకులు ఎండీ ఫహీం, పల్లె సదానందం, జెజ్జంకి నరేశ్, దిలీప్, పర్స సమ్మయ్య, అక్కెపల్లి కాంత్రికుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎరవెల్లి ముత్యంరావు పాల్గొన్నారు.

సన్మానం

గోదావరిఖని, జనవరి 20: జార్ఖండ్‌లోని దుమ్కా జిల్లా కలెక్టర్ దొడ్డ ఆంజనేయులును దుర్గానగర్‌కాలనీ వాసులు సోమవారం సన్మానించారు. ఇక్కడ కాలనీ అధ్యక్షుడు తూముల రాజేశ్వర్‌రావు, ప్రధానకార్యదర్శి జక్కుల నారాయణ, నాయకులు అమరేందర్, ఆంజనేయులు, స్వామి గౌడ్, దేవేందర్‌రెడ్డి, శంకర్, బుచ్చిరెడ్డి, కంది రవీందర్‌రెడ్డి, దామోదరాచార్యులు, కొల్లూరి శ్రీనివాస్, రెడ్డి రవీందర్‌రెడ్డి, ప్రశాంత్ ఉన్నారు.

రుణమాఫీ కాలేదని బ్యాంకు ఎదుట నిరసన

రామగిరి జనవరి 20 : తమకు రుణమాఫీ కాలేదని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సెంటినరికాలనీ కేడీసీసీ బ్యాంకు ఎదుట సోమవారం కొంత మంది రైతులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మొదటి, ఆఖరి లిస్ట్ వరకు రుణమాఫీ అయిందని పేర్లు ప్రకటించిందని, కానీ తమ అకౌంట్‌లో జమ కాలేదని వాపోయారు. రెండు నెలలుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా అధికారులు తమను పట్టించుకోవడం లేదన్నారు. బ్యాంకు మేనేజర్‌ను నిలదీస్తే టెక్నికల్ సమస్య వల్ల రైతులకు సంబంధించిన అకౌంట్ క్లోజ్ అయినట్లు చెప్పడం తప్ప ఎందుకు ఇలా జరిగిందో స్పష్టత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లిస్ట్‌లో పేర్లు ఉన్నా రుణమాఫీ విషయంలో అయోమయానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంక్ పరిధిలో దాదాపు 50 మందికి పైగా రైతులకు రుణమాఫీ కాలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి వెంటనే రుణమాఫీ డబ్బులు పడేలా చొరవ చూపాలని కోరారు.

విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా శారద

పెద్దపల్లి కమాన్, జనవరి 20 : జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)గా జీ శారద సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హన్మకొండ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న శారద ప్రమోషన్‌పై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఏడీగా పని చేసిన రాము జగిత్యాల జిల్లా డీఈవో (ఎఫ్ఏసీ)గా ఉద్యోగోన్నతిపై మూడు నెలల క్రితం వెళ్లారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సుల్తానాబాద్, జనవరి 20 :హైదరాబాద్‌లో మంగళవారం నుంచి జరుగనున్న ఎస్ జీఎఫ్ అండర్-17 రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఐపీఎస్ స్కూల్ విద్యార్థి ఎం సంప్రీత్ పాల్గొనున్నట్లు పాఠశాల పీఈటీ బొల్లి సత్యం తెలిపారు. గత నెల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాటేటి సంజీవ్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ సంప్రీత్‌ను పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు.

పశు సంపద పెంచాలి

జూలపల్లి, జనవరి 20 : రైతులు పశు సంపదను పెంచి ఆదాయం పొందాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్ సూచించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ రాఘవ ఆధ్వర్యంలో నాగులపల్లి పంచాయతీ వద్ద సోమవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భకోశ వ్యాధుల నిర్మూలన, చూడి పరీక్షలు, దూడల ప్రదర్శన, నట్టల నివారణ మందులు తాగించారు. అత్యధిక పాల దిగుబడి సాధించిన రాగల్ల నర్సయ్య, గోస్కుల రామచంద్రంలను సన్మానించారు. గోపాలమిత్రలు యుగేంధర్, మోహన్‌రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

పనులు త్వరగా ప్రారంభించాలి

రామగిరి, జనవరి 20: అడ్రియాల ప్రాజెక్టులో కాంట్రాక్ట్ పనులు త్వరగా ప్రారంభించాలని వెన్సర్ కంపెనీ ప్రతినిధులకు ఏపీఎ జీఎం కే.వెంకటేశ్వర్లు సూచించారు. జీఎం కార్యాలయంలో సోమవారం కంపెనీ ప్రతినిధులతో సమావేశమై మాట్లాడారు. లాంగ్ వాల్ గనిలోని వివిధ పనులకు వెన్సర్ కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్ట్ ప్రకారం ఏప్రిల్ లోపు పనులు చేపట్టాలన్నారు. పీవో నాగేశ్వరరావు, ఇంజనీర్ యాదయ్య, వెన్సర్ కంపెనీ ప్రతినిధులు కరుణాకర్, రాజన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 20 : షీటీ ఇన్‌చార్జి మల్లన్న ఆధ్వర్యంలో యైటింక్లయిన్ కాలనీలోని శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులకు సోమవారం షీటీం సభ్యురాలు స్నేహలత అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్స్ తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో షీటీం సభ్యుడు సురేశ్, హెచ్ఎం సుభద్ర పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా నిలిపివేత

పెద్దపల్లి, జనవరి20: జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాలు, పెద్దపల్లి, కాల్వశ్రీరాంపూర్ , జూలపల్లి, ఓదెల, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలాలు, పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ఈనెల 21న తాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ కే పూర్ణ చందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్గాంలోని మూర్మరు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద సంపు పైప్ లైన్ నిర్వహణ పనుల నిమిత్తం తాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నామని తెలిపారు.

టీబీ వ్యాధిపై అవగాహన

కాల్వశ్రీరాంపూర్, జనవరి 20: కాల్వశ్రీరాంపూర్, ఇప్పలపల్లిలో సోమవారం టీబీ వ్యాధిపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేందర్ టీబీ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో టీబీ సూపర్